# దేశంలో దొంగలు పడ్డారు




వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 25 జులై, 2026 | పేజీలు :08

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి



హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

పాఠశాలలు, గురుకులాలు, ఇజిఎస్, ఎస్‌బిఎం

అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష

**ప్రజాపక్షం/హనుమకొండ:** పంచాయతీ రాజ్, టిజిఇడబ్ల్యూఐడిసి శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పంచాయతీ రాజ్, టిజిఇడబ్ల్యూఐడిసి శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ గురుకుల విద్యాలయాలు, ఇజిఎస్, స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్బీఎం )అభివృద్ధి పనుల పురోగతిపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పాఠశాలలు, వివిధ సంక్షేమ గురుకులాల్లో పంచాయతీ రాజ్, టిజిఇడబ్ల్యూఐడిసి శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన, చేపట్టనున్న అభివృద్ధి పనుల పురోగతి గురించి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణాలు త్వరగా  పూర్తయ్యే విధంగా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనుల్లో తప్పనిసరిగా పురోగతి ఉండాలన్నారు. అభివృద్ధి పనుల్లో గ్రౌండింగ్ కాని వాటిని వెంటనే గ్రౌండింగ్ చేసి పనులను వేగంగా పూర్తి చేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో టాయిలెట్స్, తదితర పనులతో పాటు అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో వేగం పెంచేందుకు అధికారులు ప్రతిరోజు ఫాలో అప్ చేయాలన్నారు. మహిళా సంఘాల వీవో భవనాల నిర్మాణ పనులలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం ఉండొద్దన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఇఇ సైదుల్ రెడ్డి, టిజిఇడబ్ల్యూఐడిసి ఈఈ అరుణ్ కుమార్, పిఆర్ డిఇలు శ్రీనివాస్ రావు, శిరీష, యుగంధర్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ నిర్మల, బిసి వెల్ఫేర్ అధికారి లక్ష్మ ణ్, సంక్షేమ గురుకులాల ఆర్సీవోలు, పంచాయతీ రాజ్ ఏఈలు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగును ఉద్యమంలా చేపట్టాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ:** ప్రత్యామ్నాయ పంటల సాగును ఉద్యమమంలా చేపట్టాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పిలుపునిచ్చారు. నీటి లభ్యత నేపథ్యంలో పంటల సాగుపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వయించారు. అంతకు ముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబందిత అధికారులతో జిల్లాలో పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌ననో పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు ఏఏ పంటలు వేయాలనే విషయాన్ని వారికి స్పష్టంగా వివరించాలన్నారు. వరి సాగు ఇప్పుడిప్పుడు మొదలువుతుందని, దానికి ప్రధాన కారణం వర్షాభావ పరిస్థితులే అన్నారు. జులై 27 నుండి 29 వరకు మూడు రోజుల పాటు గ్రామ రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు వివరించాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో కంటంజెన్సీ ప్రణాళికలు సిద్దం చేయాలని, రైతులకు వాతావరణ సూచనలు ఎప్పటికప్పుడు అందించాలన్నారు. అదే విధంగా జిల్లాలో విద్యార్థులకు రెండో జత ఏక రూప దుస్తులు ఆగస్టు 30వ తేదీ లోగా అందజేస్తామన్నారు. కెజిబివి విద్యార్థులకు మొదటి జత దుస్తులు ఇవ్వడం జరిగిందని, రెండో జత దుస్తుల స్టిచ్చింగ్ జరుగుతుందన్నారు. రైతు వేధికలు, క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ప్రత్యామ్నాయ పంటలపై ప్రచారం నిర్వయించి రైతులకు మేలు జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ గోపిరాం, ఏఓ కిరణ్ ప్రకాష్, భాస్కర్, విద్యాశాఖ ఏడి శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌రెడ్డి, పిడిలు నూరుద్దీన్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ రూపొందించిన పుస్తకం సచివాలయంలో ఆవిష్కరణ

రైతాంగానికి మరింత మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో రూపొందించిన పుస్తకాన్ని రాష్ట్ర సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆవిష్కరించారు. జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలంగాణ వ్యవసాయ అత్యవసర ప్రత్యామ్నాయ ప్రణాళికవానాకాలం 2026 హ్యాండ్ బుక్‌ను రూపొందించారు. కాగా ఈ పుస్తకాన్ని గురువారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ బుక్‌లో అనేక అంశాలు వివరించడం జరిగింది. ఇతర జిల్లాలకు సైతం ఈ బుక్‌ను అన్వహించుకునే విధంగా కలెక్టర్ రూపొందించారు.

# అక్రమ నిర్మాణాలపై అనుమానాలు



రాజకీయ ఒత్తిళ్లతోనే అధికారుల మౌనమా...?

చర్యలు ఉన్నట్టా లేనట్టా...?

రేగుల గూడెం గ్రామ పంచాయతీలో పలు అనుమానాలు

**ప్రజాపక్షం/కాటారం;**మండలంలోనిరేగుల గూడెం గ్రామపంచాయితీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల వ్యవహారం స్థానికంగా చర్చనియాంశంగా మారింది,వరుసగా ఫిర్యాదులు వార్తా కథనాలు వెలుగులోకి వస్తున్నప్పటికీ సంబందిత అధికారులు మాత్రం స్పందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.అన్నీ మామూలే అన్నట్టుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరు అనేక అనుమానాలకు తావిస్తుంది,స్థానికుల ఆరోపణల ప్రకారం గ్రామ పంచాయితీ అనుమతుల పేరుతో కొందరు నిర్మాణాలు చేపట్టి అనంతంర విద్యుత్ మీటర్లు కూడా పొందుతున్నారని చెపుతున్నారు.దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడడమే కాకుండా చట్టబద్దమైన నిర్మాణ అనుమతి వ్యవస్థకే తూట్లు పొడుస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి.నోటీసులు ఇవ్వడం వరకే పరిమితమైన అధికారులు చట్టపరమైనచర్యలు తీసుకోవడంలో విఫలమౌతున్నారనే ప్రశ్రలు తలెత్తుతున్నాయి,గ్రామపంచాయితీ కార్యాలయానికి కూత వేటు దూరంలో నిర్మాణాలు జరుగుతున్నా అధి అధికారుల దృష్టికి రాకపోవడం ఎలా సాధ్యమని ప్రజలునిలదీస్తున్నారు.అసలు ఈ నిర్మాణాలకు అనుమతులు ఎలా లభిస్తున్నాయి,విద్యుత్ కనెక్షన్లు ఏ ప్రాతిపదికన ఇస్తున్నరనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి,రేగుల గూడె గ్రామ పంచాయితీ పై వస్తున్న విమర్శల్లో మరో ప్రధాన అంశం ఇంటి నంబర్ల వ్యవహారం,నిబందనలకు విరుద్దంగా ఇంటి నంబర్లు మంజూరు చేస్తున్నరనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి దీనిపై పూర్తిస్థాయి విచారణజరిపి బాద్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ భూములనుపరిరక్షించాల్సిన బాద్యత అధికారులదే కాని అదే ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే రోపణలు వస్తుండటం ఆందోళనకల్గిస్తోంది చట్టం అందరికీ సమానమైతే అక్రమ నిర్మాణాల విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని స్థాణికులు అంటున్నారు.

# విజ్ఞాన భాండాగారం




జయశంకర్ భూపాలపల్లిలో చదువరులకు జ్ఞాన భాండాగారంగా ఉన్న జిల్లా గ్రంధాలయం నూతన రంగులు దిద్దుకొని కళకళలాడుతు ంది.

వివరాలు మెయిన్‌లో...

# రెండు కండ్లు నావే ...ఎమ్మెల్యే తీరుపై అసంతృప్తి

**ప్రజాపక్షం / శాయంపేట :** సీనియర్ కాంగ్రెస్ నాయకుడిని బుజగించడానికి వెళ్లిన ఎమ్మెల్యేకు ఫలితం లేకుండా పోయిన సంఘటన హన్మకొండ జిల్లా శాయంపేట మండలకేంద్రంలో జరిగింది. స్థానిక చేనేత సహకార సంఘం ఎన్నికల్లో చోటు చేసుకున్న పరిణామాలు ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు కు సంకటంగా మారింది. ఈ సంఘం ఎన్నికల్లో పద్మశాలి కులస్థులు రెండు వర్గాలుగా చిలిపోయారు.మాజీ ఎంపీపీ బాసాని చంద్ర ప్రకాష్ మద్దతు వర్గం సంఘం ఎన్నికల్లో సరైన మెజార్టీ రాకపోవడంతో చైర్మన్ పదవిని కోల్పోయారు. నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావును బాసాని ప్రకాష్ ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు శాయంపేట గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే అభివృది కార్యక్రమంలో పాల్గొని వస్తున్న క్రమంలో బాసాని చంద్ర ప్రకాష్ ఎమ్మెల్యే కు ఎదురు పడడంతో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం శంకుస్థాపన కు రావలసిందని కోరగా చంద్ర ప్రకాష్ రానని నిరాకరించి అసహనం వ్యక్తం చేయగా అక్కడే ఒక ఇంట్లో కి చంద్ర



ప్రకాష్ తో ఎమ్మెల్యే వెళ్లారు. బుజ్జగించే ప్రయత్నం చేసాడు. ఎమ్మెల్యే ఎంత సముధాయించిన, దయచేసి రావాలని కోరిన చంద్రప్రకాష్ రానని, మీ ఇంటికి, క్యాంపు ఆఫీస్ కు వస్తాను ఇక్కడ జరిగే కార్యక్రమానికి హాజరు కానని ఖరాకండిగా తెలుపడంతో ఎమ్మెల్యే ఏమిచేయలేని పరిస్థితిలో వేనుదిరిగారు. గంటకు పైగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, చేనేత కార్మికులు ఎమ్మెల్యే రాకకోసం రోడ్లపై వేచి చూసి అసంతృప్తి చెందారు. కాంగ్రెస్ పార్టీ లో రెండు వర్గాలు వున్నా రెండు కండ్లు నావే అనుకున్న ఎమ్మెల్యే కు పార్టీ లో నాయకులను సమన్వయ చెందామనే ప్రయత్నం పలించలేదు.

**చేనేత కార్మికులకు అండగా ఉంటా :** ఎమ్మెల్యే గండ్ర శాయంపేట మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా శాయంపేట గ్రామంలో పద్మశాలి కుల బంధవుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు చేశారు. తదనంతరం చేనేత సహకార సంఘంలో నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ చేనేత సహకార సంఘంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తన్నాని హామీ ఇచ్చారు. అపో్క అధికారులతో మాట్లాడి కార్మికులకు చేతినిండా పని కల్పించే విధంగా చేస్తానన్నారు. నిరుపేద చేనేత కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ చేసానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాసాని ప్రకాష్, దిడ్డి రమేష్, మాజీ జెడ్‌పిటిసి చల్లా చక్రపాణి, మారపెల్లి రవీందర్, బాసాని మార్కండేయ, చిందం రవి, బాససి. రవి శాంత తో పాటు చేనేత కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా కల్వచర్ల సుదర్శన్

**ప్రజా పక్షం/హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామం నివాసి కల్వచర్ల సుదర్శన్ 15 సంవత్సరాల వయసులోనే కమ్యూనిస్టు పార్టీలో చురుకైన కార్యకర్తగాపనిచేశారు.భూస్వాములకువ్యతిరేకంగా,రైతుల పక్షాన నిలబడి విజయవంతమైన పోరాటాలు చేశారు.అలాగేగతంలో ఎల్లాపూర్, జయగిరి ఉమ్మడి గ్రామాల ఎంపిటిసిగా తన సేవలందించారు.మలి దశతెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించినందుకుగాను తన సేవలను గుర్తించితెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ ఉపాధ్యక్షులుగా కల్వచర్ల సుదర్శన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు భాషబోయిన రవీందర్ యాదవ్ హసన్ పర్తి మండల కేంద్రంలో శుక్రవారం కల్వచర్ల సుదర్శన్ కు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమానికి తనవంతు కృషి చేస్తామని తెలిపారు.గత కొన్ని ఏళ్లుగా వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసినందుకుగానూ తమ సేవలను గుర్తించి ఉద్యమ కమిటీలో పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బాషబోయిన రవీందర్ యాదవ్ లకు సుదర్శన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు పాల్గొన్నారు.

# శాటిలైట్ ఛానల్స్ జర్నలిస్టుల నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం /హనుమకొండ టౌన్ :** హనుమకొండ ఎలక్ట్రానిక్ మీడియా శాటిలైట్ ఛానల్స్ టౌన్ రిపోర్టర్స్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షుడిగా దోమ్మటి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా జినుగా వంశీనాథ్, కోశాధికారిగా గడ్డం రాజేష్ ఎన్నికయ్యారు.అలాగే ఉపాధ్యక్షులుగా గోపగాని రమేష్ గౌడ్,హనుమకొండ అమరేందర్,జాయింట్ సెక్రెటరీగా ముంజా అనిల్ గౌడ్,గౌరవ సలహాదారుడుగా సత్యారం భీమప్ప సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని ఎలక్ట్రానిక్ మీడియా శాటిలైట్ ఛానల్ టౌన్ రిపోర్టర్స్ సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.సభ్యులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ, సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

# 15న నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా మహాసభ

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** సెప్టెంబర్ 15న ములుగు జిల్లా కేంద్రంలో జరిగే నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా మహసభ విజయవంతం కోసం ప్రచార కార్యక్రమాన్ని వెంకటాపూర్ మండలంలో ప్రతీ ఇంటికీ సంఘం అనే కార్యక్రమానికి సంబంధించిన బైక్ ర్యాలీని సంఘం జిల్లా అధ్యక్షులు జంపాల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు ఆత్మగౌరవం కోసం,ఐక మత్యం కోసం హక్కుల సాధనకోసం జరిగే పోరాటంలో పాల్గొనాలని, అందులో బాగంగా సెప్టెంబర్ 15న జరిగే నాయీబ్రాహ్మణ మహసభలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహసభకు ఆర్థిక సహకారం కూడా అందచేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ ప్రధాన కార్యదర్శి చెన్న కుమార్,కోశాధికారి వేల్పుకొండ శరబందం, సభ్యులు మధ్ధారు రాజు,ఉద్యమారి సంతోష్ దుబ్బాక ప్రవీణ్, సంపత్, దేవరకొండ సంతోష్,రమేష్, దేవరకొండ వేణుపాల్గొన్నారు.

# సిసి రోడ్లు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**ప్రజాపక్షం / నర్సంపేట :** వరంగల్ రోడ్డులోని ముత్యాలమ్మ ఆలయం వద్ద సీసీ రోడ్డు పనులను నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తన సొంత ఖర్చుతో రూ.3 లక్షల వ్యయంతో వరంగల్ రోడ్డులోని ముత్యాలమ్మ ఆలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో ఆలయానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని, ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సేవాభావం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా , కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యాసంస్థల బంద్

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** నీట్ పేపర్ లీక్ ఘటనపై ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీ చార్జికి నిరసనగా పేపర్ లీకుపై సంబ ంధించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ పిలుపు మేరకు భీమదేవరపల్లి మండలంలోని అన్ని విద్యా సంస్థల బంధు విజయవంతం అయింది. ఎన్ ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలంకు సంబంధించిన అన్ని గ్రామాలలో పాఠశాలలు, కళాశాలలు విజయవంతంగా బంధు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ ,యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన అమానుషమైన లాఠీచార్జినీ, అలాగే దేశ విద్యా వ్యవస్థ పట్ల కేంద్ర ప్రభుత్వం వహిస్తున్న తీవ్ర నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ నీట్ పేపర్ లీక్ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ విద్యార్థుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా చేస్తున్న పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థి పక్షాన నిలబడతామని పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యా దవ్, ఎన్ఎస్ యుఐ నాయకులు ఆదరి మహేందర్ యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు చిట్కూరి అనిల్, గుడిగందుల రాజు, ఆదరి రాజేందర్ యాదవ్, గిరబో యిన అఖిల్ యాదవ్, చిట్కూరి నితిన్, తాళ్ల అరవింద్ గౌడ్, మర్రి దేవరాజు, వేణు, నిఖిల్, తాళ్లపల్లి ప్రవీణ్, తాళ్ల అరవింద్, చిట్టంపల్లి స్వామి, లడ్డ, కూకట్ల కౌశిక్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులతో చెలగాటమా

**ప్రజాపక్షం /చెన్నారావుపేట :** అధికారం ఉందని విద్యార్థులతో చెలగాటమాడితే ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో నెక్కొండ నర్సంపేట ప్రధాన రహదారిపై మోడీ డాం డాం అంటూ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు.నీట్ పరీక్షలు లీక్ కావడంతో విద్యార్థులు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేపట్టగా ఢిల్లీ పోలీసులు విద్యార్థుల పైన లాఠీ చార్జీలు చేస్తే మద్దతుగా పలికిన రాహుల్ గాంధీకి అరెస్టు చేయడం దుర్మార్గమైన పద్ధతిని అన్నారు.సొసైటీ చైర్మన్ మొగలి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి, ఉప సర్పంచ్ , వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# రాజకీయ లబ్ధికోసమే నీట్ పేపర్ లీకేజి ఉదంతం

## బిజెపి జిల్లా నాయకుడు సీత దుర్గాప్రసాద్

**ప్రజాపక్షం/వేలేరు :** నీట్ పేపర్ ఉదంతంపై రాహుల్‌గాంధి ప్రధాని నరేంద్రమోదీ నివాసం వద్ద హింసాత్మక నిరసనను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి నాయకులు వేలేరు మండల అధ్యక్షుడు కాత్రేవుల రాజుయాదవ్,జిల్లా కమిటీ నాయకుడు సీత దుర్గాప్రసాద్ అన్నారు.శుక్రవారం వేలేరు మండలకేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కాత్రేవుల రాజుయాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు సంబందించిన నీట్ అంశంపై కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుని పరీక్షనే రద్దు చేయడంతోపాటు సమగ్ర విచారణకు ఆదేశించి బాధ్యులపై చర్యలు చేపట్టిందని నీట్ పరీక్షల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతివిద్యార్థులపట్ల బిజెపి పూర్తి సానుభూతిగా ఉందని అన్నారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం కంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధి కోసం వాటిని వినియోగించుకోవడమే తప్పా ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా హింసాత్మక నిరసనలకు పాల్పడడం కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.నీట్‌పేపర్ లీకేజిలో నష్టపోయిన విద్యార్థుల ప్రయోజనాలకోసం కాక్‌రోచ్ పార్టీ,సామాజిక కార్యకర్త వాంగ్‌చుక్ నిరసన పోరాటాలను తప్పుదారి పట్టించి కాంగ్రెస్ పార్టీనాయకులు లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.ప్రజాస్వామ్య వ్యవస్థలను,రాజ్యాంగబద్ధ సంస్థలను గౌరవించడం ప్రతి రాజకీయ పార్టీల బాధ్యత,దేశప్రయోజనాలు,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం భారతీయ జనతాపార్టీ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తోందని అన్నారు. బిజెపి శ్రేణులు కాత్రేవుల రాజుయాదవ్,సీత దుర్గాప్రసాద్,కీర్తి సురేష్,లోనె శివాజి,సీత రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై మనోధైర్యమే గొప్ప ఆయుధం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** క్యాన్సర్ వ్యాధికి మనోధైర్యాన్ని మించిన వైద్యం మరొకటి లేదని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి అంకాలజీ నిపుణుడు డాక్టర్ రామకృష్ణ ప్రసాద్ అన్నారు. యశోద ఆసుపత్రిలో రేడియేషన్ ఆంకాలజీ విభాగంలో హైపర్ సైట్ సాంకేతికత ద్వారా క్యాన్సర్ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ కణాలు ఉన్న ప్రాంతానికే రేడియేషన్ అందించడంతో మిగతా శరీర భాగాలపై దుష్ప్రభావాలు చాలా తక్కువగా ఉంటాయని వివరించారు. ఈ హైపర్ సైట్ మిషన్ ఇండియాలో ఎక్కడ లేదని, ఒక్క సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో మాత్రమే ఉందన్నారు. ఈ ఆధునిక వైద్య సదుపాయాన్ని పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నామని, వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇప్పటికే అనేక మంది క్యాన్సర్ రోగులకు విజయవంతంగా చికిత్స అందించి కోలుకునేలా చేశామని తెలిపారు. ఈ సమావేశంలో యశోద ఆసుపత్రి ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన విద్యా సంస్థల బంద్

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల విద్యా సంస్థల బంద్ పిలుపును ఉమ్మడి వరంగల్ జిల్లాలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో విజయవంతం చేస్తూ అశోక జంక్షన్ లో రోడ్డుపై బటాయించి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నినాదాలు చేస్తూ పిడిఎస్ యు నాయకులు ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ




పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని 30 రోజులుగా సోనం వాంగ్ చూక్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే ఆ దీక్షకు వేలాదిమంది విద్యార్థులు మద్దతిస్తూ జంతర్మంతర్ దగ్గర నిరసన తెలియజేస్తుంటే కనీసం స్పందించకుండా నరేంద్ర మోడీ విద్యార్థులపై లాటి చార్జ్ చేయించారని ఇది హిట్లర్ పాలనకు నిదర్శంగా దేశంలో బిజెపి పాలన కనిపిస్తుందని అన్నారు.పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్ మాట్లాడుతూ విద్యార్థులపై లాఠీచార్జి చేయడం హేయమైన చర్య అని బిజెపిని గద్ద దించే రోజులు దగ్గర పడ్డాయని రానున్న కాలంలో బిజెపి అనుసరించే విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలకి విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పిడిఎస్ యు జిల్లా నాయకులు వంగేటి ప్రకాష్,రమణ,ప్రవీణ్, రజనీకాంత్,ప్రణయ్, మహేందర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కెయు ఎదురుగా విద్యార్థి సంఘాల రాస్తారోకో

ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జిని ఖండిస్తూ కాకతీయ యూనివర్సిటీ రెండో గేటు వద్ద ఎస్ఎస్ఈయూ, ఏబీఎస్ఎఫ్, ఎంఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, డీఎస్యూ విద్యార్థి సంఘాలు నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా ఎస్ఎస్యూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయి కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడమే లక్ష్యం

## హనుమకొండ డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండలోని డిసిసి సమావేశ మందిరంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులతో ఆయన సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి అనుబంధ సంఘాలే వెన్నుముక లాంటివని పేర్కొన్నారు. ప్రతి విభాగం క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రజల సమస్యలపై పోరాడాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. గ్రామ, వార్డు, మండల స్థాయిల్లో అనుబంధ సంఘాల కమిటీలను త్వరితగతిన పూర్తి చేసి, పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా పరిధిలోని జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ శ్రీమతి బంక సరళ సంపత్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె. ఆర్. దిలీప్ రాజ్,మైనారిటీ సెల్ చైర్మన్ మీర్జా అజీజ్, ఐఎన్‌టీయూసీ కూర వెంకట్, డాక్టర్ సెల్ అధ్యక్షులు శ్రవణ్, స్టేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గోవింద శ్వేత, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**వరంగల్ వెస్ట్ వార్ రూమ్‌ను పరిశీలించిన ఇనగాల**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయం, క్షేత్రస్థాయి వ్యూహాల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన వరంగల్ వెస్ట్ వార్ రూమ్‌ను హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇన్ చార్జ్ నాసీర్ అహ్మద్ గారితో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వార్ రూమ్‌లో జరుగుతున్న ఐటీ, సోషల్ మీడియా, డేటా మేనేజ్‌మెంట్, నియోజక వర్గాల వారీగా సాగుతున్న సమన్వయ పనులను వారు నిశితంగా పరిశీలించి, అక్కడి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. క్షేత్రస్థాయి నుండి వచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్రోడీకరిస్తూ, పార్టీ శ్రేణులను అప్రమత్తం చేయడంలో వార్ రూమ్ పాత్ర అత్యంత కీలకమైనదని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు.

# జూ పార్కులో వర్షపు నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** హనుమకొండలోని కాకతీయ జులాజికల్ పార్కులో ప్రతి వర్షాకాలంలో వర్షపు నీరు నిల్వ ఉండి కొన్ని ప్రాంతాలు ముంపునకు గురవుతున్న నేపథ్యంలో, జీడబ్ల్యూఎంసి కమిషనర్ టి వెంకన్న శుక్రవారం జిల్లా అటవీ శాఖాధికారి ముకుందరెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జూ పార్కులో నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, సహజ నీటి ప్రవాహ మార్గాలు, నాలాలను పరిశీలించిన కమిషనర్, సమస్యకు గల కారణాలను అటవీశాఖ అధికారులతో చర్చించారు. నాలాల విస్తరణ, డీ సిల్టింగ్ తదితర చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జూ పార్కులో వర్షపు నీటి నిల్వ సమస్యకు శాస్త్రీయంగా అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర ప్రణాళిక రూపొందించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ పరిశీలనలో సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజు కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, అసిస్టెంట్ క్యూరేటర్ మయూరి, బల్దియా డిఇలు, ఎఇలు, అటవీ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

# రాజకీయ ఉనికి కోసమే డ్రామాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రధాని నరేంద్ర మోదీ నివాసం, పార్లమెంట్‌పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నెక్కొండ మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. మండల అధ్యక్షురాలు నాయిని అనూష అశోక్, సీనియర్ నాయకుడు అంబాల రాంగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతను దెబ్బతీసే శక్తులను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు సింగరపు రమేష్, మండల ఉపాధ్యక్షుడు దామచర్ల రామారావు, శ్రీరంగం సంపత్, ప్రధాన కార్యదర్శి రాజగోపాల్, ఎస్‌సి మోర్చా అధ్యక్షుడు పసుల అశోక్, యువ మోర్చా అధ్యక్షుడు , నాయకులు ,అడ్వకేట్‌పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ ఎల్కతుర్తి :** మండలంలోని దామెర గ్రామంలో వడ్డెర సంఘం గ్రామ కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శివరాత్రి రాజమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆలకుంట సంధ్య, జిల్లా అధ్యక్షుడు వల్లెపు సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వల్లెపు సుధాకర్, జిల్లా కోశాధికారి వల్లెపు సాంబరాజు, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు బొంత రమేష్, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు గొల్లెన ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు ఆలకుంట సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి అల్లెపు ప్రశాంత్, మండల కోశాధికారి అల్లెపు రాజు, హాజరై నూతన గ్రామ కమిటీని ప్రకటించారు.నూతనంగా ఏర్పాటైన దామెర గ్రామ కమిటీలో గ్రామ అధ్యక్షులుగా అల్లెపు తిరుపతి, గౌరవ అధ్యక్షులుగా అల్లెపు రవి, ఉపాధ్యక్షులుగా ఆలకుంట రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా అల్లెపు రవి, కార్యదర్శిగా గుర్రం సతీష్, కోశాధికారిగా అల్లెపు అశోక్, సహాయ కార్యదర్శులుగా ఆలకుంట లక్ష్మణ్, ఆలకుంట రాజకుమారయ్య, ఆలకుంట బాలు, యువజన అధ్యక్షుడిగా పల్లపు హరీష్, యువజన నాయకులుగా అల్లెపు శ్రీకాంత్ , అల్లెపు వంశీ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శివరాత్రి రాజమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆలకుంట సంధ్య, జిల్లా అధ్యక్షుడు వల్లెపు సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వల్లెపు సుధాకర్, జిల్లా కోశాధికారి వల్లెపు సాంబరాజు, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు బొంత రమేష్, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు గొల్లెన ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు ఆలకుంట సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి అల్లెపు ప్రశాంత్, మండల కోశాధికారి అల్లెపు రాజు, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందిస్తూ గ్రామంలో వడ్డెర సంఘం బలోపేతం సంక్షేమం ,అభివృద్ధి కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# నీట్ పేపర్ లీకేజీపై కాంగ్రెస్ నిరసన

**ప్రజాపక్షం/నెక్కొండ:** నీట్ పేపర్ లీకేజీ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెక్కొండ అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం నిరసన, ధర్నా నిర్వహించారు. నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీల కారణంగ ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకతతో కూడిన కఠిన వ్యవస్థను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జఫర్‌గడ్‌లో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు జఫర్‌గడ్ మండలంలో శుక్రవారం విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఎన్ఎస్‌యూఐ, యూఎస్ఎఫ్ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు బంద్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కేంద్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో విఫలమైందని, నీట్ పేపర్ లీక్, పరీక్షల అవకతవకలపై పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్‌టీఏను రద్దు చేసి పారదర్శక పరీక్ష విధానం అమలు చేయాలని, కేంద్ర విద్యావాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు ఎడ్ల సందీప్, యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యాకన్న రాథోడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఉదయ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ వైద్య సేవల అభివృద్ధిపై ప్రశ్నించిన ఎంపి కావ్య

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ జిల్లాలో ఆయుష్ వైద్య సేవల అభివృద్ధిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. ప్రధానంగా జిల్లాలో ఆయుష్ వైద్య సేవల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంత మేర నిధులు కేటాయించింది? ఎలాంటి మౌలిక వసతులు కల్పించింది? ఆయుష్ సేవలను సాధారణ వైద్య వ్యవస్థతో ఎలా అనుసంధానం చేస్తోంది? అనే అంశాలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్న లేవనెత్తారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జాతీయ ఆయుష్ మిషన్ (ఎన్ఏఎం) కింద వరంగల్ జిల్లాలోని తొమ్మిది ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల భవనాల మరమ్మతులు, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు, శాశ్వత యోగా షెడ్ల నిర్మాణానికి కేంద్రం మద్దతు అందించినట్లు మంత్రి తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో అదనపు బ్లాక్ నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆయుర్వేద బోధనా ఆసుపత్రి, ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల అభివృద్ధితో పాటు తొమ్మిది ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, రెండు ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీలకు అవసరమైన మందుల సరఫరా కోసం గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో కేంద్రం గణనీయమైన నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. 202324లో రూ.56.16 లక్షలు, 202425లో రూ.24.32 లక్షలు, 202526లో రూ.3.23 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ఆయుష్ వ్యవస్థ కీలక పాత్ర పోషించాలన్నారు. జిల్లాలో ఆయుర్వేదం, యోగా, హోమియోపతి తదితర ప్రత్యామ్నాయ వైద్య విధానాల విస్తరణకు అవసరమైన నిధులు, మౌలిక వసతులు మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, ఆయుష్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించే విధంగా కేంద్రం కృషి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.

# నైపుణ్య వ్యవహార శైలి సమాజాన్ని మార్చుతుంది

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**విద్యార్థుల నైపుణ్య వ్యవహార శైలి సమాజాన్ని మార్చుతుందని డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ ఎన్‌వి శ్రీరంగ ప్రసాద్ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని డిగ్రీ కళాశాలలో శాతవాహన యూనివర్సిటీ,కళాశాల ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ కె మున్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల కమ్యూనికేషన్ స్కిల్స్‌ముగింపు కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థు నైపుణ్య వ్యవహార శైలి సమాజాని మర్చుతుందని దీంతో సమాజంపై మంచి ప్రభావం ఉంటుందని అన్నారు.జీవితంలో ఎవరితో ఎలా వ్యవహరించాలో నేర్పేదే నైపుణ్యం అని అన్నారు.కమ్యూనికేషన్‌లో స్కిల్స్‌లో నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందని విద్యార్థులే సమాజాన్ని మారుస్తారని జీవితంలో వివిధ వృత్తుల్లో రాణించి నైపుణ్యంతో కూడిన వ్యవహార శైలితో సమాజాన్ని మారుస్తారని అన్నారు.ఈ సందర్భంగా అధ్యాపకులు డాక్టర్ మనోజ్‌కమ్యూనికేషన్ స్కిల్స్ యొక్క ప్రాధాన్యతను ప్రాక్టికల్ గా విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వేముల రమేష్,జి రమేష్,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**నీట పేపర్ లీకేజీపై నైతిక బాధ్యత వహిస్తూ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని కాంగ్రె పార్టీ మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ శుక్రవారం ప్రకటనలో డిమాండ్ చేసారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై విచక్షణా రహితంగా పోలీసులతో కిట్టించడం బిజెపి అరాచకాలను ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలకు తగునా అని ప్రశ్నించారు.దేవంలో అరాచకం సృష్టిస్తూ ప్రజలను బయభ్రాంతులకు గురి చేస్తున్నారని దేశ ప్రజలు తగిన బుద్ధి చెపుతారని తెలిపారు.

# తెలంగాణ జలసిరిని ప్రజా ఉద్యమంలా చేపట్టాలి

**ప్రజాపక్షం/హనుమకొండ:** రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, తీవ్ర నీటి ఎద్దడి పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంలా చేపట్టి విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్‌లో ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ జల సంరక్షణ పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షపు నీటిని ప్రతి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. వీబీజీ–రామ్‌జీ పథకం కింద గ్రామాల్లో ఇంకుడు గుంతలు, ఊట కుంటలు (పర్కొలేషన్ ట్యాంకులు), పంట కుంటలు (ఫార్మ్ పాండ్స్), బోర్‌బావుల రీఛార్జ్ నిర్మాణాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు.ఫార్మ్ పాండ్స్ వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని, అర్హులైన రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్స్, బోర్‌బావుల రీఛార్జ్ పనులు చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు.భూగర్భ జలాల పెంపు, నీటి వృథా నివారణపై ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని తెలిపారు.తెలంగాణ జలసిరి కార్యక్రమంలో చేపట్టనున్న పనుల గుర్తింపు, అమలు విధానం, సాంకేతిక అంశాలపై టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులకు జిల్లాస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. సీడ్ మేళా సదస్సులో రైతులకు పంటల గురించి తెలియజేయాలన్నారు. వాన నీటి సంరక్షణ చర్యలలో భాగంగా పంట కుంటలు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటే కలిగే ప్రయోజనాలు ప్రజలు, రైతులకు తెలియజేయాలన్నారు. వర్షపు నీటిని సంరక్షించుకునే పద్ధతులను విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సోమవారం నాటికి కాంటింజెన్సీ ప్రణాళిక నివేదికలు సంబంధిత శాఖల అధికారులు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమంలో భాగంగా జిల్లా నిర్దేశిత లక్ష్యం వివరాలను డీఆర్డీవో మేన శ్రీను వివరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## అతి వేగం బలిగొన్న ప్రాణం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని పోచన్నపేట గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కూలీ మృతిచెందాడు. అతి వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పోచన్నపేట గ్రామానికి చెందిన మల్యాల బాలయ్య (56) మృత్తి రీత్యా కూలీ నారాయణ పురం ఎక్స్‌రోడ్ సమీపంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద ప్రధాన రహదారి దాటుతున్న సమయంలో ఆలేరు నుండి పోచన్న పేట వైపు వస్తున్న టీఎస్27బీ 5087 నంబర్ పల్సర్ 150 మోటార్ సైకిల్ అతివేగంగా వచ్చి బాలయ్యను ఢీకొట్టింది. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రమాదానికి కారణమైన కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ కరీం పాషాను గుర్తించారు. మృతుని కుమారుడు నరేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టారు.

## ఎలక్ట్రిషన్ శేఖర్ కుటుంబానికి ఆర్థిక చేయూత

**ప్రజాపక్షం/మరిపెడ:**ఒక్కడి కోసం అందరం అందరి కోసం ఒక్కడు అని ముందుకు పోతున్న మరిపెడ(బంగ్లా) ఎలక్ట్రిషన్ సానిటరీ ప్లంబర్ వర్కర్స్ యూనియన్ సభ్యులు కష్ట కాలంలో ఉన్న తోటి ఎలక్ట్రిషన్ కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించి సంఘీభావాన్ని తెలిపారు.ఇటీవల మహబుబాబాద్ జిల్లా మరిపెడ(బంగ్లా) మండల ఎలక్ట్రిషన్ సానిటరీ ప్లంబర్ వర్కర్స్ యూనియన్ సభ్యుడు ఎలక్ట్రిషన్ కార్మికుడు ప్రియా శేఖర్ తండ్రి మరణించగా శుక్రవారం యూనియన్ సభ్యులు స్పందించి ముందుకు వచ్చి తమ వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా ఉంటమనీ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో మరిపెడ(బంగ్లా) ఎలక్ట్రిషన్ సానిటరీ ప్లంబర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆకుల వేణు,గౌరవాధ్యక్షుడు అనుముల వీరాచారి,ఉపాధ్యక్షుడు మిట్టకోల వెంకటేశ్వర్లు,పధ్రాన కార్యదర్శి అజ్మీర రాజేందర్,కోశాధికారి బేతమల్ల శ్యాంసుందర్,జాయింట్ సెక్రటరీ రెంటాల యాకయ్య,ఆర్గనైజ్ సెక్రటరీ గంధసిరి వెంకన్న,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

**ప్రజాపక్షం / వేలేరు :** వైద్యసిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమయపాలన పాటిస్తూ పేషెంట్లకు సకాలంలో వైద్యసేవలు అందించాలని వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు.శుక్రవారం వేలేరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు .ఈసంధర్భంగా యాదగిరి మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధుల సంభవిస్తాయి కనుక వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ అనారోగ్యంతో హాస్పిటల్ వచ్చే పేషెంట్లకు చికిత్స అందించాలని అన్నారు.కొంతమంది వైద్య సిబ్బంది సమపాలన పాటించడంలేదనే సమాచారం ఉంది ఇలాంటివి జరుగకుండా సమయపాలన పాటించి వైద్య సేవలు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని కోరారు.కార్యక్రమంలో హెచ్ఇఒ వెంకటేశ్వర్లు,హెచ్ఎస్ కుమారస్వామిచహెచ్‌వి ప్రభావతి తదితరలు ఉన్నారు.

# 1/70చట్టాన్ని సవరించకూడదు

### తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లలోని షెడ్యూల్డ్ ఏరియాల్లో ఆదివాసీల భూములను బయటి వ్యక్తులకు నాన్‌ట్రైబల్స్ బదిలీ చేయకుండా నిషేధించేది1/70చట్టాన్ని సవరించకుండా ఉన్నది ఉన్నట్లుగానే ఉండాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ అన్నారు గోవిందరావుపేట మండల కేంద్రంలో సంఘం జిల్లా ఫ్రాక్షన్ కమిటీ సంరక్షణకు పునాది అయిన ఈ చట్టాన్ని సవరణ చేయనీయకుండా ఉన్నట్టుగానే కాపాడుకోవాలని ఆదివాసులకు పిలుపునిచ్చారు 1959 ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ ను 1970లో సవరించి ఏర్పాటు చేసిన ఈ సిబంధన ఆదివాసీల భూములను బయటి వ్యక్తులు కొనుగోలు చేయడం గిఫ్ట్ లీజు మార్గేజ్ వంటి ఏవిధమైన బదిలీలను కూడా నిషేధిస్తుందని ఆయన తెలిపారు అలాగే ఈ చట్టం లేకపోతే ఆరితకంగా బలహనులైన ఆదివాసీలు తమ భూములను చవకగా కోల్పోయి భూమిహీనుటుగా మారిపోయే ప్రమాదం ఉందని ఇది కేవలం భూమి సంరక్షణ మాత్రమే కాదని ఆదివాసిసీ సంస్కృతి సాంప్రదాయాలు వన్యప్రాణాలు పర్యావరణ సంరక్షణకు కూడా రక్షణ కల్పిస్తుందని తెలిపారు 1/70 చట్టాన్ని సవరించాలని వాదిస్తున్నారని ఇది అసంబద్ధమైన వాదన అని అన్నారు వారు కోరే సవరణలు ఆదివాసీల భుములను బయటి భూమాఫియాలు కార్పొరేట్లు రియల్ ఎస్టేట్ ఏజెంట్లు చేతుల్లోకి తీసుకెళ్తాయని ఆయన సూచించారు గతంలో ఇలాంటి ప్రయత్నాలు జరిగినప్పుడు ఆదివాసీలు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు భూమి అమ్మకాలు పెరిగి ఆదివాసీలు భూమి హీనులుగా మారతారని సామాజిక అసమానతలు పెరిగి సంఘర్షణలు తలెత్తుతాయని అన్నారు పర్యావరణ విధ్వంసం అడవులు నరికివేయడం మైనింగ్ పెరుగుతుందని ఆదివాసీ సంస్కృతి జీవన విధానం నాశనమవుతుందని అన్నారు చట్టం ఉన్నట్టుగా ఉంటేనే ఆదివాసీలు తమ భూమి పట్ల భద్రతా భావనతో జీవించగలరని సవరణలు చేస్తే ఇప్పటికే బలహీనమైన ఆదివాసీలు పరిస్థితి మరింత దారుణంగా మారుతుందన్నారు ఇది కేవలం ఒక చట్టం కాదని ఆదివాసీల గౌరవం జీవనాధారం భారతదేశ సామాజిక న్యాయ పునాది అని అన్నారు ఆదివాసీలను సమాన భాగస్వాములుగా చేయాలి ఆయన కోరారు భూమి ఉన్నంతవరకు ఆదివాసీలు ఉంటారని భూమి పోతే వారి ఉనికి ప్రశ్నార్థకమవుతుంది కాబట్టి 1/70చట్టం ఉన్నది ఉన్నట్టుగా కాపాడుకోవడం మన జాతీయ బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్జిల్లా కమిటీ సభ్యులు పూనెం నాగేష్ అలెం అశోక్ ప్రభాకర్ చిరంజీవి కృష్ణయ్య కోరం చిరంజీవి కోటె కృష్ణారావు కాపుల వేంకటేశ్వర్లు కుర్సం శాంత ప్రవీణ్ పాల్గొన్నారు.

# లాఠిచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం

### గూడూరు మండలంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

### పిడిఎస్‌యు మండల అధ్యక్షుడు యోగేశ్వర్

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో నీట్ పరిక్ష పేపర్ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజినామా చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్తి విద్యాసంస్థల బంద్‌లో భాగంగా గూడూరు మండలంలో పిడిఎస్యూ ఆధ్వర్యంలో పలు విద్యాసంస్థలను బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా గూడూరు ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల స్థానిక గురుకులాలు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల గిరిజన బాలుర పాఠశాలతో పాటు మట్టెవాడలోని ఆశ్రమ పాఠశాలలో బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈసందర్బంగా పిడిఎస్యూ గూడూరు మండల అధ్యక్షుడు ఇడంపాక యోగేశ్వర్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు నిరుద్యోగ యువతపై లాఠీచార్జి చేయడం బాష్పవాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని విమర్శించారు.విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరరించాల్సిన కేంద్ర ప్రభుత్వం పోలీసు బలగాలతో ఉద్యమాలను అణచివేయడం సరికాదన్నారు.నీట్ పేపర్ లీకేజీ కారణంగా వేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ రాజ్యాంగం కల్పించిందని ఆహక్కును అణచివేసే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతున్నప్పటీ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల కల్పనలో విఫలమైందని ఆరోపించారు.యువతకు ఇచ్చిన ఉద్యోగ హామీలపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చేప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు యువత నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షనమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా మండల నాయకలు సమీర్ సంపంగి చరణ్ నవిన్ జస్యంత్ ప్రసాద్ లెనిన్ యూసిఫ్ దీపక్ చింటు సిద్దు ప్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ మతోన్మాద కార్పొరెట్ విధానాలను తిప్పికొట్టాలి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**వీరపనేని రామదాసు వెంకటసుబ్బమ్మ గార్ల 6వ వర్ధంతి సభ కమ్మ ఫంక్షన్ హాల్ లో తుమ్మల వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది ముందుగా పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు గుండు సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం రామదాసు వెంకట సుబ్బమ్మ దంపతుల విగ్రహాలకు పార్టీ రాష్ట్ర నాయకులు కుటుంబ సభ్యులు పూల మాల వేసి నివాళులు అర్పించా రు. గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడు తూ అంతర్జాతీయ యుద్ధ పరిణామాలు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు అర్థిక సంక్షోభం ధరల పెరుగుదల నిరుద్యోగం వంటి సమస్యలు సామాన్య ప్రజలపై భారంగా మారాయని తెలిపారు భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తునేన మతోన్మాద కార్పొరేట్ అనుకూల విదానాల వల్ల విద్య వైద్యం ఉపాధి రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని విమర్శించారు. యువతను మతం కులం పేరుతో విభజించే ప్రయత్నాలను తిప్పికొట్టి శాస్త్రీయ దృక్పథంతో ప్రజాస్వామ్య విలువలతో ముందుకు సాగాలని ఆకాక్షించారు అన్నింటికి ఆధార్ ఓటర్ కార్డు అడుగుతారు కానీ ఓటర్ల జాబితా సమగ్ర సవరణకు మాత్రం కుదరదని చెబుతున్నారు అందుకని కమ్యూనిష్టు పార్టీ కార్యకర్తలు రామదాసు వెంకటసుబ్బమ్మ గార్ల స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ రామదాసు స్ఫూర్తితో ఈ జిల్లాలో ఆదివాసి గిరిజన బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం ఎర్రజెండా పోరాడుతుంది ని అటువైపున ఈ ప్రాంత ప్రజల ప్రజాత్ర ఉద్యమానికి సహకరించాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ జిల్లా కార్యవర్గ సభ్యులు రత్నం రాజేందర్ పొదిళ్ళ చిట్టిబాబు రఘుపతి వాసు దావుద్ మండల కార్యదర్శి మల్లారెడ్డి నాయకులు అగిరెడ్డి రాజేష్ లెనిన్ పాల్గొన్నారు.

## డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శివకృష్ణకు సన్మానం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఇటీవల వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ(డిసిసి) ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నగరంలోని 33వ డివిజన్ పెరికవాడకు చెందిన కోడం శివకృష్ణను మాజీ ఎంఎల్‌సి కొండా మురళీధర్‌రావు సన్మానించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్‌రావు మాట్లాడుతూ, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కొండం శివకృష్ణ మాట్లాడుతూ తన నియామకానికి మంత్రి కొండా సురేఖ, మాజీ ఎంఎల్‌సి కొండా మురళీధర్‌రావు, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు గోపాల నవీన్ రాజ్ సహకారం, ప్రోత్సాహం అందించారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజాసేవే లక్ష్యంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

## ఋతుపరమైన వ్యాధుల నివారణకు ఆరోగ్య శిబిరాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** పిహెచ్‌సి నెక్కొండ పరిధిలోని మామిడితోట తండా, అజ్మీర మంగ్యా తండా గ్రామ పంచాయతీ , రెడ్లవాడ గ్రామంలో ఋతుపరమైన వైద్య..ఆరోగ్య శిభిరాలు నిర్వహించారు. వర్షాకాలంలో ప్రభలే వ్యాధుల నివారణ, చికిత్స, ఆరోగ్య అవగాహన కల్పించడంతో పాటు తీవ్ర పోషకాహార లోపం, మోస్తరు పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించేందుకు ప్రత్యేక స్క్రీనింగ్ చేపట్టారు. చిన్నారుల ఎత్తు, బరువు కొలిచి పోషకాహార స్థితిని అంచనా వేశారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనుమానిత కేసులను తదుపరి చికిత్స కోసం ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రహేలా, డాక్టర్ సుమన్, డాక్టర్ మౌనిక, సూపర్‌వైజర్ రవిచందర్ రెడ్డి, ఏఎన్ఎం యాక్‌లక్ష్మి , ఆశా కార్యకర్త సునీత, అంగన్‌వాడీ టీచర్ విజయ, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కానుగంటి హైమావతి మృతి తీరని లోటు

**ప్రజాపక్షం / వరంగల్ :** వరంగల్ కొత్తవాడ తుమ్మలకుంటలో మన నిధి పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి కానుగంటి మోహన్ రావు సతీమణి హైమావతి ఇటీవల మృతి చెందగా శుక్రవారం రోజున జరిగిన సంస్మరణ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు, ఎండి అక్బర్, లక్కర్స్ మొగిలి, సందెల దామోదర్ తదితరులు పాల్గొని హైమావతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ హైమావతి అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. బంధుమిత్రులందరూ హైమావతితో కలిసియున్న జ్ఞాపకాలను గుర్తుచేసుకొని శ్రద్ధాంజలి ఘటించారు.

## పదవ రోజు నీలా మాతగా దర్శనమిచ్చిన భద్రకాళీ అమ్మవారు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** శ్రీ భద్రకాళి దేవస్థానం నిర్వహిస్తున్న శాకంబరీ నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం పదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారు నీలా మాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం కావడంతో ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు దేవస్థానం ఈవో సునీత తెలిపారు. జ్యోతిషశాస్త్రం ప్రకారం దశమి తిథికి నీలా మాత ఆదిదేవత అని, ఆమెను ఆరాధించిన వారికి దీర్ఘాయుష్షు, ఇహపర సౌఖ్యాలు కలుగుతాయని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. షోడశీ క్రమంలో ఈ రోజుకు నిత్యాదేవి అధిదేవతగా భావిస్తారని, ఆమె అనుగ్రహంతో భక్తులకు శాశ్వత ఆనందం లభిస్తుందని వివరించారు. జైశంకర్ భూపాలపల్లి ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణరావు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకన్నారు. ఆలయ అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికి, ప్రత్యేక పూజల అనంతరం ఆశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానంలో చేపడుతున్న మాడవీధులు, రాజగోపురం నిర్మాణ ప్రణాళికలను ఎంఎల్ఏ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి అజిత్‌రెడ్డి, ఈవో సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ఏఈ వరుణ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు టీచర్లకు శిక్షణ



**ప్రజాపక్షం/మరిపెడ:**వివిధ సబ్జెక్ట్‌లలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయలని మరిపెడ మండల విద్యాశాఖ అధికారి అనిత దేవి అన్నారు.మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ల్లో మండలస్థాయి మూడు రోజుల ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ లో భాగంగా శుక్రవారం ముఖ్య అతిథిగా ఆమె హాజరై మండల రిసోర్స్ పర్సన్‌తో కలసి టిచర్లకు అవగహాన కల్పించారు. తెలుగు, ఇంగ్లిష్,గణితంలలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిలో నైపుణ్యాలు, సామర్థ్యం పెంచి తోటి విద్యార్థులతో సమానంగా రాణించేలా శిక్షణలో నేర్చుకున్నా అంశాల ద్వారా చూడలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ జి.వెంకన్న, టి.శ్యాంబాబు,జి.మంగిలాల్,గుర్రం వెం కన్న,ఎన్.విశ్వానాథ్,ఇస్రత్ బేగం, ఉపాధ్యాయులు,సిబ్బాంది,తదితరులు పాల్గోన్నారు. లారీ ఢీకొని యువకుడు దుర్మరణం

## లారీ ఢీకొని యువకుడు దుర్మరణం

**ప్రజాపక్షం/గూడూరు;**భర్తను కోల్పోయి సంవత్సరం కాక ముందే కొడును లారీ రూపంలో మృత్యువు కబలించిన ఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం



కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. ప్రకారం గూడూరు మండలం ఎస్సీ కాలనీకీ చెందిన కోమ్ముల విష్ణు తండ్రి శ్రీనువాస్ గత సంవత్సరం మృతి చెందాడు దీంతో విష్ణు తన తల్లి రేణుక చెల్లెలితో కలిసి జీవనోపాధి కోసం హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.తండ్రి వార్షిక కార్యక్రమం నిమిత్తం సుమారు 20 రోజుల కీత్రం విష్ణు గూడూరుకు వచ్చాడు. శుక్రవారం సాయంత్రం పని నిమిత్తం బయటకు వెళ్లి పని ముగించుకుని తిరిగి వస్తుండగా ప్రదాన కూడలి వద్ద(టీజీ29టి 7878) మట్టిలోడుతో మల్లంపల్లి నుండి మహబూబాబాద్ వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో విష్ణు లారీ కింద పడి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న మరో వ్యక్తి చదువాల భాను ప్రసాద్‌కు తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన మానుకోట ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చురుకుని ప్రమాదంపై వివరాలు సేకరించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సంవత్సరంలో భర్తను కొడుకును కోల్పోయిన రేణుక గుండెను బాదుకుంటూ ఏడవడం పలువురిని కంటతడి పెట్టించింది

# విద్యార్థుల పేరుతో డ్రామాలు మానుకోవాలి

### బిజెపి కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి;**రాష్ట్రంలో కాంగ్రేస్‌ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పూర్తిగా విస్మరించి ఇప్పుడు వారి పేరుతో రాజకీయ డ్రామాలు చేస్తోందని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి తీవ్రంగా విమర్శించారు.శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఫీజుల బకాయిలు బిజేపి లడాయి సన్నాహక సమావేశాన్ని బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హజరైన బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత విద్యార్థుల సమస్యలను పూర్తిగా విస్మరించి ఇప్పుడు వారి పేరుతో రాజకీయ డ్రామాలు చేస్తోందని విమర్శించారు.రాష్ట్రంలో 12 వేల కోట్ల ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండడంతో లక్షలాది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.ఫీజులు చెల్లించకపోవడంతో పేద స్సీ,ఎస్టీ ,బీసీ విద్యార్థులు అప్పులు చేసి ,బంగారం కుదువ పెట్టి ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసారు.అధికారంలో ఉన్నప్పుడు కలా ప్రతి పక్షంలో ఉన్నప్పుడు మరోలా వ్యవహరించడం కాంగ్రేస్ పార్టీ అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమన్నారు.విద్యార్థులపైన నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి సర్టిఫికేట్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసిరు.ప్రజ్వామ్యం ముసుగులో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం కాంగ్రేస్ ప్రభుత్వం చేస్తోందని,రైతులు,విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ డ్రామాలకు తెలర లేపుతుందని విమర్శించారు. బిజేవైఎం రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి ప్రదీప్ రావు,బిజేపి జిల్లా ప్రధానకార్యదర్శి దొంగల రాజేందర్ రాష్ట్ర నాయకులు బట్టు రవి,జిల్లా కార్యదర్శి శివరాత్రి వేణు,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బూర పద్మ,బిజేవైఎం నాయకులు మహేష్,భగవాన్,లాడె శివ,వంశీ,సురేష్,శివరాజ్,సతీ ష్, దేవేవందర్,మణి కుమార్,సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# రామప్ప సాగునీటి కాలువలు విడుదల

### మాట నిలబెట్టకున్నామన్న కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/వెంకటాపూర్(రామప్ప):**ఈ నెల 19 న రామప్ప చురువు సాగునీలి కాలువలు అధికారులు నిలిపివేయడంతో ఆందోళన చెందిన రైతులు సమావేశాలు



ఏర్పాటు చేసుకుని జిల్లా కలెక్టర్‌కు కాలువలు విడుదల చేయాలని వినతి పత్రం అందజేయడంతో పాటు ఆందోళనలు కూడా చేపడతామని తెలిపారు ఇదే సందర్భంలో కాంగ్రెస్ నాయకులు రెండు రోజులలో కాలువలు విడుదల చేస్తామని మంత్రులతో మాట్లాడుతున్నామని తాగునీటి సౌలభ్యం కోసం అధికారులు సాగునీటిని బంద్ చేశారని అన్నారు మూడు రోజులుగా మంత్రులతో అధికారులతో చర్చలు జరిపిన కాంగ్రెస్ నాయకులు ఎట్టకేలకు శుక్రవారం ఉదయం అధికారులతో కలిసి సాగునీటి కాలువలను విడుదల చేశారు దీంతో ఇచ్చిన మాట ప్రకారం రామప్ప సాగునీటి కాలువలు విడుదల చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని మాట నిలబెట్టుకుని తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు కాలువలు విడుదల చేయడంతో రామప్ప చెరువు సాగునీటి రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ సంబంధిత కార్యాచరణకు తోడ్పడిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సీతక్క నాయకులు పైడాకు అశోక్ మల్లాడి రాంరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డి ఈ రవీందర్ ఏ ఈ శివ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాస్ రామప్ప ట్రస్ట్ బోర్డు చైర్మన్ మిల్కూరి ఐలయ్య కాంగ్రెస్ నాయకులు కాసిడి శ్రీనివాస్ రెడ్డి మామిడి శెట్టి కోటి అన్నబోయిన రాజు చెన్నోజు శ్రీనివాస్ వకులభరణం శ్రీనివాస్ మాడ ప్రకాష్ రాజిరెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ పార్టీ సిబ్బందితో ఎస్‌పి దర్బార్

### విశేష సేవలకు ప్రశంసలు.. సంక్షేమానికి ప్రాధాన్యం

**ప్రజాపక్షం/ములుగు:** జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్‌పి కెకె సుధీర్ రామ్‌నాథ్ ఐపిఎస్ స్పెషల్ పార్టీ సిబ్బందితో శుక్రవారం దర్బార్ నిర్వహించారు. విధి నిర్వహనలో ఎదువుతున్న సమస్యలు, సంక్షేమ అంశాలు, అభ్యర్థనలను సిబ్బంది అడిగి తెలుసుకొని చర్చించారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో తాగునీటి కోసం వాటర్ ప్లాంట్, సిబ్బంది విశ్రాంతికి వెయిటింగ్ ఏర్పాటు చేయాలని కోరగా, వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్‌పి ఆదేశించారు. మేడారం విధుల్లో పాల్గొన్న సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న ప్రయాణ భత్యాల అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల కర్రెగుట్టల కొండ ప్రాంతంలో రహదారి నిర్మాణ పనులను విజయవంతంగా పూర్తి చేయడంలో విశేష కృషి చేసిన స్పెషల్ పార్టీ సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. వారి సేవలను గుర్తిస్తూ ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, రివార్డులు అందజేస్తామని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో దీర్ఘకాలంగా సేవలందిస్తున్న అర్హులైన స్పెషల్ పార్టీ, బాంబు స్క్వాడ్ సిబ్బందికి నిబంధనల ప్రకారం ఆక్సిలరీ ప్రమోషన్ల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. స్పెషల్ పార్టీ సిబ్బంది జిల్లా పోలీస్‌శాఖకు వెన్నెముకలాంటి వారని, వారి సంక్షేమం, సేవలకు గుర్తింపు కల్పించడం శాఖ ప్రాధాన్యమని ఎస్‌పి పేర్కొన్నారు. నిజాయితీగా విధులు నిర్వహించే ప్రతి పోలీస్ సిబ్బందికి తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఇన్‌చార్జి(ఓఎస్డి) నలువాల రవీందర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్(ఆపరేషన్) డి తిరుపతి, ములుగు సిఐ దారం సురేష్, ఆర్‌ఎస్ఐలు గోపి, ప్రశాంత్, అవినాష్, రాకేష్, పాల్గొన్నారు.

# ఏజెన్సీలో మైక్రో ఫైనాన్స్ దందా!

**ప్రజాపక్షం/ములుగు:** ఏజెన్సీ ప్రాంతాల్లో పేదలు, రోజువారీ కూలీలు, దళితులు, గిరిజనులను లక్ష్యంగా చేసుకుని కొన్ని ఆంధ్రా మైక్రో ఫైనాన్స్ సంస్థలు అధిక వడ్డీ రేట్లతో రుణాలు అందిస్తూ ఆర్థికంగా దోపిడి చేస్తున్నాయని బిఆర్‌ఎస్ నాయకుడు ఎంపెల్లి రాజు ఆరోపించారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇటువంటి సంస్థలు యథేచ్ఛగా వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. రూ.100కు రూ.10 వరకు వడ్డీ వసూలు చేస్తూ పేదలను అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారని, అత్యవసర అవసరాల కోసం తీసుకున్న చిన్న మొత్తాల రుణాలే అధిక వడ్డీల కారణంగా భారంగా మారుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వాయిదాలు చెల్లించడంలో ఆలస్యం జరిగినప్పుడు రుణ గ్రహీతల ఇళ్లకు వెళ్ళి ఒత్తిడి చేయడం, మహిళలను వేధించడం, పరువు తీసేలా మాట్లడడం వంటి ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మైక్రో ఫైనాన్స్ సంస్థల కార్యకలాపాలపై రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని, చట్టవిరుద్ధంగా అధిక వడ్డీలు వసూలు చేస్తున్న సంస్థలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీ సుకోవాలని ప్రజలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నట్లు ఎంపెల్లి రాజు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయడంతో పాటు ఏజెన్సీ ప్రాం తాల్లోచట్టవిరుద్ధఆర్థికదోపిడికిఅడ్డుకట్టవేయాలని కోరారు.

## నాయీబ్రాహ్మణ మహాసభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 15న నిర్వహించనున్న నాయి బ్రహ్మణ సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు జంపాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. మహాసభ ప్రచారంలో భాగంగా వెంకటాపూర్ మండలంలో శనివారం ప్రతి ఇంటికి సంఘం కార్యక్రమాన్ని బైక్ ర్యాలీతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయిబ్రహ్మణుల ఆత్మగౌరవం, ఐక్యత, హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న మహాసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మహాసభ నిర్వహణకు సంఘ సభ్యులు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ ప్రచార కార్యదర్శి చెన్న కుమార్, కోశాధికారి వేల్పుకొండ శరబందం, సభ్యులు మద్దూరు రాజు, ఉద్యమారి సంతోష్, దుబ్బాక ప్రవీణ్, సంపత్, దేవరకొండ సంతోష్, రమేష్, దేవరకొండ వేణు, పాల్గొన్నారు.

## యువతే దేశ భవిష్యత్తుకు వెన్నెముక

**ప్రజాపక్షం/గూడూరు;**యువతే దేశ భవిష్యత్తుకు వెన్నెముక అని వారి భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని గూడూరు సీఐ వి మినయ్ కుమార్ అన్నారు. యువతలో చైతన్యం నింపడంతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా సీఐ వినయ్ కుమార్ చేపట్టిన వినూత్న అవగాహన కార్యక్రమం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇందులో భాగంగా సీఐ వినయ్ కుమార్ స్వయంగా ఉదయం 9.2 కిలోమీటర్లు పరుగెత్తుకుంటూ దామరవంచ గ్రామానికి చేరుకుని అక్కడి యువత గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులతో సమావేశమై డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ యువత తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం కష్టపడాలని సూచించారు.ప్రస్తుతం మాదకద్రవ్యాలు యువత జీవితాలను శాశనం చేస్తున్నాయని డ్రగ్స్‌కు బానిసైతే చదువు ఆరోగ్యం కుటుంబం భవిష్యత్తు అన్నీ దెబ్బతింటాయని హెచ్చరించారు.డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఆరోగ్యకరమైన విజయవంతమైన భవిష్యత్తును నిర్మించుకోగలరని తెలిపారు.విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని ప్రతిరోజు వ్యాయామం క్రీడలకు సమయం కేటాయించాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు చెడు వ్యసనాలకు బానిస కాకుండా తమ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత బలంగా ఉంటేనే దేవం బలంగా ఉంటుంది మీ చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంది డ్రగ్స్‌కు నో చెప్పి చదువు ఆరోగ్యం క్రీడలు లక్ష్య సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలి అని సీఐ వినయ్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగాల కోసం పోటి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోని పోలీస్ ఉద్యోగాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.యువత చైతన్యం నింపేందుకు స్వయంగా 9.2 కిలోమీటర్లు పరుగెత్తుకుంటూ గ్రామానికి చేరుకుని వారితో మమేకమైన సీఐ వినయ్ కుమార్ తీరుపై గ్రామ యువత విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం

ప్రజాపక్షం/నర్సింహులపేట: కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటంతో పాటు వారికి భవిష్యత్ లేకుండా చేస్తోందని డోర్నకల్ నియోజిక వర్గ టీపీసీసీ కోఆర్డినేటర్ ఆవేజ్ ఖాన్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహనికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దే విద్యార్థుల సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం దురదృష్టకరమని విమర్శించారు.నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న లోపాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామ చేయాలని డియాండ్ చేశారు.విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ న్యాయ బద్ధంగా ఉద్యమాలు చేస్తుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్,స్థానిక సర్పంచ్ పెదమాముల యాకయ్య,ఉప సర్పంచ్ కాస యాకయ్య,జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోన్నం శీకాంత్, మైనార్టీ అధ్యక్షలు మహబుబ్ ఖాన్,సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్,సమన్వయ కమీటి చైర్మెన్ అలువాల శ్రీనివాస్,వెంకట్‌రెడ్డి,యాదగిరి,వెంకన్న ,నిమ్మల శ్రీనివాస్,హరీష్,ఉపేందర్,మధు,ము ఖేష్,లింగన్న ,హరిలాల్,రమేష్,వీరన్న,జానీపాషా పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఆత్మకమిటి సభ్యులు రాంచందర్‌గౌడ్ తండ్రి నార్లగల్ల వెంకట్‌గౌడ్ మృతిచెందగా శుక్రవారం జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరై రాంచందర్‌గౌడ్‌ను పరామర్శించి వెంకట్‌గౌడ్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణాగౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, సర్పంచ్ ఆకు కొమురయ్య, రాజేందర్‌నాయక్, గ్రామస్థులు ఉన్నారు.

## మోడల్ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేటు ప్రదానం

**ప్రజపక్షం/జగదేవ్‌పూర్:** మండల కేంద్రంలోని మోడల్ జూనియర్ కళాశాల అధ్యాపకునికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి జంతుశాస్త్రంలో మేకమేయ్యని ఆకులోని ఆల్కలాయిడ్స్‌తో కోళ్లలోని నిరోధకత నులిపురుగుల నివారణ మీద ఆధ్యాపకులు కత్తి యాదగిరి పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కట్ట స్లీవరాజు, ఆధ్యాపక బృంధం శుక్రవారం ఘనంగా సన్మానించారు.

## సర్ ఫారం అందించకుంటే... ఓటు పోతుంది

**ప్రజాపక్షం, కమలాపూర్:** ఓటర్లకు వజ్రాయుధమైనటువంటి ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ప్రతి ఒక్కరు సర్ ఫారం లో పూర్తి వివరాలు నమోదు చేసి బిఎల్ఓలకు అందించకుంటే ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ పబ్బు సతీష్ కమలాపూర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియామావళి ప్రకారం ఓటరు జాబితాలో ఓటరు పేరు ఉండకపోతే భవిష్యత్తులో ఓటు వేసే హక్కును కోల్పోయే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా ఫారంలో పూర్తి వివరాలు నింపి అందించాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తత

**ప్రజాపక్షం, కమలాపూర్:** సీజనల్ వ్యాధుల నివారణ, నియంత్రణలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని మండలంలోని శనిగరం గ్రామంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రోహిత్ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హజరైన గ్రామ సర్పంచ్ కొత్తపల్లి రాజు, డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల నియంత్రణలో ఆరోగ్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామంలో ఇంటింటా జ్వర సర్వే నిర్వహించే సమయంలో జ్వరం లేదా లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి, ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం అవసరమైన వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ కు సకాలంలో తరలించాలని తెలిపారు.

## శ్రీజ ట్రిపుల్ ఐటి పూర్తయ్యే వరకు బాధ్యత తీసుకుంటా

### కేటీఆర్ జన్మదినం సందర్భంగా మాదాసు శ్రీనివాస్ చేయూత

**ప్రజాపక్షం / గజ్వేల్ :** బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా నిరుపేద విద్యార్థినికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ చేయూత అందించారు. బంగ్లా వెంకటాపూర్ కు చెందిన కుమ్మరి శ్రీనివాస్, వరలక్ష్మి దంపతుల కుమార్తె కుమ్మరి శ్రీజ ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో 562 మార్కులతో ఉత్తీర్ణత సాధించి బాసర ఐఐఐటిలో ప్రవేశం పొందింది. అయితే తల్లి, తండ్రులిద్దరూ నిరుపేద కూలీలు కావడంతో బాసరలో చదివేందుకు కావాల్సిన కనీస అవసరాలు సమకూర్చే పరిస్థితిలో లేరని ఉపాధ్యాయులు, సామజిక రైతు సేవకుడు పులిరాజు దృష్టికి తేగా, వారి సూచన మేరకు మాజీ మంత్రి కేటీఆర్ గారి 50వ జన్మదినం పురస్కరించుకొని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ శ్రీజకు కావాల్సిన ఫీజు,



పుస్తకాలు, వస్తువులు, కొత్త బట్టలు, ఏడాదికి ఖర్చులకు సరిపడా ఆర్థిక సహాంయ అందించారు. ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి బ్రాండ్ క్రియేట్ చేసిన కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా 50 మంది పేద విద్యార్థినుల చదువుకు బాధ్యత తీసుకుంటానని హామీ ఇవ్వగా, ఆయన స్ఫూర్తితో ఒక నిరుపేద విద్యార్థినికి సహాయం అందించి సమాజానికి భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండేందుకు, పేదరికం చదువుకు అడ్డు కాదని చేయూత ఇస్తున్నట్లు తెలిపారు. బాసర ఐఐఐటి చదువు పూర్తయ్యే వరకు శ్రీజకు పూర్తి సహకారాన్ని అందిచే బాధ్యత తీసుకుంటున్నట్లు వివరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ



**ప్రజాపక్షం/రామాయంపేట:** మండల పరిదిలోని ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిదులు సందర్శించి ఆసుపత్రిలోని సదుపాయాలు సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఈసందర్భంగా హెల్త్ ఎక్స్‌టెన్షన్ అధికారితో సమావేశమైన నాయకులు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, ఖాళీగా ఉన్న పోస్టులు, ప్రస్థుతం ఉన్న సిబ్బంది ఎంతమంది ఉన్నారు..మరి ఎంత మంది కావాలి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనానికి అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మత్తులు, గ్రామీణ ప్రాంత ప్రజలకు అందాల్సిన వైద్యం, సాదారణ ప్రసవాలు పెంచడానికి కావాల్సిన అనుకూల వాతావరణం, మౌళిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యలను తీసుకెల్లి కావాల్సిన నిదుల మంజూరుకు సహకారం కోరతామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్కుల సిద్దరాములు, నింగరమైన రమేష్, ఉదుత రాజేశం, చాకలి చిన్ననారాయణ, వార్డు సభ్యులు కట్ట మల్లేశం, యూత్ నాయకులు పెటేరి నాగరాజు, సివిల్ ఇంజనీర్ దొమ్మాట రవీందర్, జంద్రు స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథుడి రథయాత్రకు ప్రజల బ్రహ్మరథం...

**ప్రజాపక్షం/రామాయంపేట:** ఇస్కాన్ అద్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర శుక్రవారం రామాయంపేటకు చేరుకుంది. పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై రథయాత్రకు బ్రహ్మరథం పట్టారు. భక్తిపారవశ్యంతో కొనసాగిన రథయాత్రను మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు చేతుల ప్రారంబించారు. గీతాభవన్, ఆర్యవైశ్య భవన్ నుండి పట్టణంలోని పురవీదుల గుండా వైభవంగా యాత్ర కొనసాగింది. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై శ్రీజగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రాదేవి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించి ఊరేగించారు. రంగురంగుల పూలమాలలు, సాంప్రదాయ అలంకరలతో రథం కనువిందు చేయగా భక్తులు జై జగన్నాథ నినాదాలతో పట్టణం మార్మోగింది. భజనలు, హరినామ సంకీర్తనలతో రథయాత్ర భక్తి పారవశ్యంలో కొనసాగింది. రథయాత్రలో పాల్గొనేందుకు రామాయంపేటతో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై రథయాత్రను లాగేందుకు పోటీపడ్డారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు శ్రీరంగతీర్థ దాసు,



దారం శంకర్, పబ్బ సత్యనారాయణ, ఇమ్మడి శ్రీనివాస్, ఎనిశెట్టి అశోక్, చొల్లేటి సంతోష్, తోట శ్రీనివాస్‌తో పాటు పట్టణ ప్రముఖులు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రలో పాల్గొన్నారు. రథయాత్ర ఊరేగింపులో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సిఐ సైదా అద్వర్యంలో ఎస్ఐలు బాల్‌రాజు, రాజేశ్‌ల పర్యవేక్షణలో భద్రత ఏర్పాట్లు చేయగా యాత్ర ప్రశాంతంగా కొనసాగింది.

## ఆటో డ్రైవర్ శ్రమదానం...రోడ్డుకు మరమ్మతులు...



ప్రజాపక్షం/రామాయంపేట, మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్‌దంతెపల్లి వరకు వెళ్లే ప్రదాన రహదారి గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు, పాదాచారులు అనేకమార్లు ప్రమాదాల బారినపడ్డారు. ఈసమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందించిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సందీప్ శుక్రవారం స్వచ్ఛందంగా ముందుకొచ్చి శ్రమదానం చేసి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టారు. ఆటోలో కంకర, మట్టి తెచ్చి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చారు. ప్రజల భద్రతే ముఖ్యమనే భావనతో గుంతలను పూడ్చడం జరిగిందన్నారు. ఎలాంటి ప్రచారం ఆశించకుండా ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశ్యంతో చేసిన ఈసేవా కార్యక్రమం పలువురికి ఆదర్శంగా నిలిచింది. రహదారిపై ప్రయాణించే వాహనదారులు ఆయన సేవాబావాన్ని అభినందించారు. ఈసందర్భంగా ఆటో డ్రైవర్ సందీప్ మాట్లాడుతూ గుంతల కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాల కంటే విలువైనది మరోకటి లేదన్నారు. అధికారులు స్పందించే వరకు చేతులు ముడుచుకొని కూర్చోవడం కంటే తనకు చేతనైన సహాయం చేయడం మంచిదని బావించి గుంతలను పూడ్చానన్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## వర్గల్ క్షేత్రంలో...వరుణ యాగం



**ప్రజాపక్షం / గజ్వేల్ :** వర్షాలు సమృద్ధిగా పడాలని కాంక్షిస్తూ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో గురువారం వరుణ యాగం ప్రారంభించారు. ఆలయ చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు వరుణ యాగానికి శ్రీకారం చుట్టగా, పది రోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగానే ప్రతినిత్యం క్షేత్రంలో రుద్రాభిషేకం నిర్వహించడంతోపాటు ఆలయ సమూహంలోని క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వేద పండితులు ప్రవీణ్ శర్మ స్పష్టం చేశారు. లోక కళ్యాణార్థమై నిర్వహిస్తున్న ఈ మహా కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## మృతి చెందిన రైతు కుటుంబానికి బిఆర్ఆర్ ఫౌండేషన్ అండ

### కొమురవెల్లి మండలం, తపాసుపల్లి గ్రామంలో విషాద ఘటన



**ప్రజాపక్షం/కొమురవెల్లి :** కొమురవెల్లి మండలం తపాసుపల్లి గ్రామానికి చెందిన రైతు బిడ్డ కంకణాల కనకయ్య అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో మృతి చెందారు. ఈ విషాదకర విషయం బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి దృష్టికి రావడంతో, మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. అంతేకాకుండా, కుటుంబానికి ఉన్న ముగ్గురు ఆడపిల్లల విద్యాభ్యాసానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు అండగా నిలుస్తానని బొంగు రాజేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి బాధలో తాము కూడా భాగస్వాములమని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తపాసుపల్లి గ్రామ సర్పంచ్ పుట్ట కనకరాజు, ఉపసర్పంచ్ ములుగు నర్సింలు, రైతు కోఆర్డినేటర్ కంకణాల నరేష్, తదితరులు, గ్రామస్థులు, పెద్దలు పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**ప్రజాపక్షం / గజ్వేల్ :** వర్గల్ మండల కేంద్రానికి చెందిన వేదపండితులు యాయవరం వెంకటరమణ శర్మ మాతృమూర్తి మృతి చెందగా, ఈ సమాచారం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అలాగే గ్రామానికి చెందిన బడే నర్సింలు అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. ఆ కుటుంబ సభ్యులను సైతం పరామర్శించగా, ఆయన వెంట మాజీ ఎంపీపీ మోహన్, మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## హరితహారం చెట్ల పంపిణీ

**ప్రజాపక్షం/రేగోడు :** మండల కేంద్రంలో కొండాపూర్ గ్రామంలో శుక్రవారం స్థానిక సర్పంచ్ పండరి ఆధ్యర్యంలో మహిళలకు హరితహారం మొక్కల ను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి పచ్చదనం ఉండాలని ఇంటింటికి చెట్లు అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఫిల్డ్ అసిస్టెంట్ దశరథ్ నాయుకులు తదితరులు ఉన్నరు



# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు






**ప్రజాపక్షం/కొండాపూర్ :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు సందర్భంగా సిహెచ్ కోనాపూర్ లోని జెపిఎల్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో కొండాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదినశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంంలో బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు విఠల్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మాజీ సిడిసి చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి ,మాజీ మండల అద్యక్షుడు శ్రీదర్‌రెడ్డి ,బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి సర్పంచ్‌లు మహేష్ ,కృష్ణ, నాయకులు జగదీష్ జైరాం, ప్రేమానందం, మల్లా గౌడ్ నాగరాజ్‌గౌడ్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ హనుమకొండ టౌన్:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ ఐదో డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్ ఆధ్వర్యంలో రైలులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు సీట్లు పంచి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది.

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకోని పార్టీ నాయకులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బన్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి పార్టీ సీనియర్ నాయకులు మారపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ... ఇలాంటి జన్మదిన వేడుకలు కేటీఆర్ మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు, ఇంద్రసేనా రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి నకిర్త రాజు, కమలాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కౌడగాని రాజేష్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**కేసముద్రం/ప్రజాపక్షం:** తెలంగాణ రాష్ట్ర సమితి కార్యానిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు 50వ పుట్టిన రోజు సందర్భంగా కేసముద్రం బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరునాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేటిఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రిగా పని చేసి తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును తీసుకొచ్చారని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆడంబరాలకు దూరంగా ఉండి విద్యార్థులకు బాసటగా నిలిచారని తెలుపుతూ కేటిఆర్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్, ధన్నసరి సింగిల్‌విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్‌లు రావుల వినయ్ రెడ్డి, పాయిరాల శరత్ యాదవ్, దూడపాక కృష్ణ, జాటోత్ అరుణకుమారి దేవేందర్, మేకల శారద సురేష్, సర్పంచ్‌లు వాంకుడోత్ రవినాయక్, వేల్పుల సునీత కుమారస్వామి, నాయకులు కొమ్ము రాహుల్, మాంకాల కట్టమల్లు, నజ్జు, తార్‌సింగ్, కొమురమల్లు, రవీందర్, వెంకన్న, గణేష్, బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ తరాల విజయ్ కుమార్, నాగుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గూడూరు:** ప్రజలే ప్రాణంగా ప్రజాసేవే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తూ యువతకు స్ఫూర్తిగా తెలంగాణ భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తున్న మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గూడూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి ధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో వృద్ధులు వికలాంగులకు 100 బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా నాయకలు మాట్లాడుతూ కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ యువతకు ఉపాధి విద్య అభివృద్ధి రంగాల్లో కొత్త ఆశలు కల్పించిన నాయకుడిగా కేటీఆర్ సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీవైస్ ఎంపీపీ అర్రె వీరన్న జిల్లా మండల నాయకలు జలగం సంపత్‌రావు బోడ కిషన్ కటార్‌సింగ్ ఎండి రహీం పాషా భూక్య సురేష్ నాయక్ సంపంగి రాములు నూకల అశోక్ చిదురు హరీష్ బానోత్ మధ్య బోడ బాలు దోమ వెంకన్న నాయిని ఐలయ్య తదితరులు పాల్గోన్నారు.

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మమదినం సందర్భంగా దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామంలోని అనాధవృద్ధశరణాలయంలో మండల, గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు పాల్గొని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేష్, సోమన్న, సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుందర్, మడల, గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**నేతన్నలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం...**

నేతన్నలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఎర్రబెల్లి చారిటబుట్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కోలుకొండలో గూడూరు చేనేత పారిశ్రామిక సహకారం ఉత్పత్తి, విక్రయ సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఉష దయాకర్‌రావు మాట్లాడుతూ చేనేత రంగాన్ని, నేతన్నలను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం చేనేత కార్మకులకు నిరంతర ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం, జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**పరామర్శించిన ఉషా దయాకర్‌రావు**

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్‌రావు కోలుకొండ గ్రామానికి విచ్చేసి ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యమగాని ఎల్లయ్య, సోమయ్య, ఉపేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ఆలయంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టి కార్యనిర్వాహక అద్యక్షులు కెటిఆర్  జన్మదినం వేడుకల సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టి నాయకులు ఆరుట్ల పవన్‌కుమార్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నాయకుడు కెటిఅర్ అని నిరంతరం ఆయన అడుగుజాడల్లో నడిచి ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** రాష్ట్ర మాజీ మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో  బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసారు.అనంతరం గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం కేటిఆర్‌కు సన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారు మాట్లాడారు బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర ఆదేశాల మేరకు కేటిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించి రోగులకు పండ్లు పంపిణీ చేసామని అన్నారు.తెలంగాణ అభివృద్ధిలో,యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలోకేటిఆర్ పాత్ర మరువలేనిదని అన్నారు.ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నికితా రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,నాయకులు ఎండి అలీం ఖాన్,ఆన్కారి ప్రకాష్,పోతవెకట స్వామి,కలికోట దేవేవందర్,తడకల రమేష్,అడప మల్లయ్య,అన్నమనేని అరుణ,సిరంగి రవిందర్,ఎండి సల్మాన్ ఖాన్,వార్డు సభ్యురాలు లావణ్య,చిలుక సునీత,కడార్ల శంకర్,కూరతోట రాకేష్,దేవేందర్,పోత మొగిలి,సుంకె మధు,కూరతోట రాంచంద్రం,రేవెల్లి రాజశేఖర్, శ్రీపతి అర్జున్, తడకల శ్రీనివాస్,పోల్సాని వంశి,సుంకె అనిల్,తిప్పిరి రవిందర్,సలీం ఖాన్,జెబేర్ ఖాన్,నరేష్ మురుకుట్ల రాజు,కళ్యాణ్ రావు,తోట మనోజ్, సల్పాల కిష్టస్వామి, భేపెల్లి రవితేజ, ప్రశాంత్ రావవు, కావేరి శ్రీనివాస్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు మాజీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహనాయక్ మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ అభివృద్ధికి విశేష కృషి చేసిన నాయకుడని పేర్కొన్నారు ఐటీ శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలను తీసుకు వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి కూడా పలు చర్యలు చేపట్టారని అన్నారు భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో కేటీఆర్ కీలక నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మాజీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహనాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశయాలకు అంకితమైననాయకుడిగా సాంకేతిక అభివృద్ధికి కృషి చేసిన మాజీ ఐటీ పురపాలక శాఖ మంత్రిగా కేటీఆర్ సేవలు చిరస్మరణియమని అన్నారు ప్రస్తుతం ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో ఐటీ రంగ విస్తరణ టీ హబ్ ఏర్పాటు ప్రపంచ స్థాయి ఐటీ సంస్థను హైదరాబాద్‌కు తీసుకురావడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని అన్నారు ఆయనన హయంలో ఐటీ ఎగుమతులు ఉద్యోగాల కల్పన గణనీయంగా పెరిగాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య దేవా నాయక్ బూరెటి మధు మాలోత్ గాంధీ బత్తుల రాణి ఉట్ల మోహన్ సంజివ సుధాకర్ జన్ను కనకయ్య వెంకన్న ఎం డి పకరుద్దీన్ బండి రాజశేఖర్ రాంబాబు ప్రవీణ్ కుమార్ సీహెచ్ రాజు పి సారయ్య సిహెచ్ శ్రీను సత్యనారయణ ఎం శ్రీరాములు ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





